శ్రీరస్తు

శ్రీ దత్త స్తవం - భావార్థముతో -

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute

శ్రీ దత్త స్తవం - భావార్థముతో -

01. దత్తాత్రేయం మహాత్మానం వరదం భక్త వత్సలం।
ప్రపన్నార్తి హరం వందే స్మర్తృగామి సనోవతు॥

అత్యంత అద్భుతమైన ఆధ్యాత్మిక శక్తియై, వరప్రదాతయై, తనను నిరంతరం స్మరించే భక్తులను సంరక్షిస్తూ, స్మరించగానే వచ్చి వారి బాధలను తొలగించే శ్రీ దత్తాత్రేయునికి ప్రణమిల్లుతున్నాను.

- - - === - - -

02. దీనబంధుం కృపాసింధుం సర్వకారణ కారణం।
సర్వ రక్షాకరం వందే స్మర్తృగామి సనోవతు॥

దీనులకు, పేదలకు అత్యంత ప్రియుడైన బంధువై, దయాసముద్రుడై, జరిగే అన్ని కార్యములకు తానే కారకుడై, తనను భక్తి శ్రద్ధలతో స్మరించగానే వచ్చి అందరికీ రక్షకుడైన శ్రీ దత్తాత్రేయునికి ప్రణమిల్లుతున్నాను.

- - - === - - -

03. శరణాగత దీనార్త పరిత్రాణ పరాయణం।
నారాయణం విభుం వందే స్మర్తృగామి సనోవతు॥

దీనులకు, బాధితులకు ఆశ్రయమును ప్రసాదించువాడై, నీవేశరణని వేడుకున్న వారిని అత్యంత శీఘ్రముగా సమీపించి, వారి బాధలను తొలగించే శ్రీ దత్తాత్రేయునికి ప్రణమిల్లుతున్నాను.

- - - === - - -

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

04. సర్వానర్థహరం దేవం సర్వమంగళ మంగళం।
సర్వక్లేశహరం వందే స్మర్తృగామి సనోవతు॥

అత్యంత ప్రమాదకరమై, ఏ మాత్రము ప్రయోజనము లేని వాటిని నాశనము చేస్తూ, అన్ని బాధలను తొలగిస్తూ, ఆవశ్యకమైన వాటిని ప్రసాదిస్తూ, తనను నమ్ముకున్న వారిని స్మరించగానే వచ్చి కరుణించి కాపాడే శ్రీ దత్తాత్రేయునికి ప్రణమిల్లుతున్నాను.

– – – === – – –

05. బ్రహ్మణ్యం ధర్మతత్త్వజ్ఞం భక్తకీర్తి వివర్ధనం।
భక్తాభీష్టప్రదం వందే స్మర్తృగామి సనోవతు॥

సర్వ వేదపారంగతుడై, జ్ఞాన సారము తెలిసినవాడై, తన భక్తుల యొక్క యశస్సును వృద్ధి చేస్తూ, తనను శరణు వేడిన భక్తుల కోరికలను స్మరించగానే వచ్చి తీర్చే శ్రీ దత్తాత్రేయునికి ప్రణమిల్లుతున్నాను.

– – – === – – –

06. శోషణం పాప పంకస్య దీపనం జ్ఞాన తేజసః।
తాప ప్రశమనం వందే స్మర్తృగామి సనోవతు॥

పాపముల వలన కలిగే బాధలను తొలగిస్తూ, జ్ఞాన జ్యోతిని వెలిగిస్తూ, తనను నమ్మి శరణన్నవారి అమితమైన బాధను, కష్టమును స్మరించగానే వచ్చి తొలగించే శ్రీ దత్తాత్రేయునికి ప్రణమిల్లుతున్నాను.

– – – === – – –

07. సర్వరోగప్రశమనం సర్వపీడానివారణం।
విపదుద్ధరణం వందే స్మర్తృగామి సనోవతు॥

అన్ని వ్యాధులను నివారిస్తూ, అన్ని బాధలను ఉపశమింపచేస్తూ, అన్ని విపత్తులను స్మరించగానే వచ్చి తొలగించే శ్రీదత్తాత్రేయునికి ప్రణమిల్లుతున్నాను.

--- === ---

08. జన్మసంసార బంధఘ్నం స్వరూపానంద దాయకం।
నిశ్శ్రేయస పదం వందే స్మర్తృగామి సనోవతు॥

అందరికంటే ఉన్నతుడై, జనన మరణ సంసార చక్రమునుండి జీవులను తప్పించి, తనను నమ్మిన వారికి, స్మరించగానే వచ్చి శాంతిని ప్రసాదించే శ్రీ దత్తాత్రేయునికి ప్రణమిల్లుతున్నాను.

--- === ---

09. జయ లాభ యశః కామ దాతుర్దత్త స్యయస్తవం।
భోగమోక్ష ప్రదస్యేమం ప్రపఠేత్ సుకృతీ భవేత్॥

ఈ దత్త స్తవమును నిత్యం భక్తి శ్రద్ధలతో పఠించినవారు జ్ఞానమును, జయమును, కోరికలను పొంది అంత్యమున జీవన్ముక్తిని పొంది దత్త సాయుజ్యమును పొందుతారు.


--- === ---

-- ఇతి శ్రీ దత్తస్తవం సంపూర్ణమ్ --

--- === ---

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute





(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)